క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

తిరుమలగిరి : కార్యకర్తలంతా కలిసి పార్టీని బలోపేతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వై.నరేష్ కోరారు. ఆదివారం వెలిశాలలో గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దూపటి అశోక్, ఉపాధ్యక్షుడిగా ఆలకుంట్ల లింగయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, పోరెడ్డి సోమిరెడ్డి, బైరెడ్డి సోమిరెడ్డి, సోమన్న, శ్రీశైలం, హఫీజ్, జమ్మిలాల్, మల్లేష్, వంశీ, చందు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



పసునూర్‌లో నర్సయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న వెంకన్న, ప్రీతం

నాగారం : మండల పరిధిలోని పసునూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త పత్తేపురం నర్సయ్య (75) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, కాంగ్రెస్‌పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరిగారి ప్రీతం, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడిపాటి నర్సయ్యలు మృతుడి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5,000 ఆర్థికసాయం అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన సుధాగాని సోమక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5,000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు, మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, కమటం శ్రీనివాస్, పంది శ్రీనివాస్, చిత్తలూరి వెంకటయ్య, మామిడి నాగయ్య, మల్లేపాక రవి, మల్లేపాక శ్రీను, మామిడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మిర్చితోట ధ్వంసం

నాగారం : అన్నదమ్ముల మధ్య వైరం మిర్చి తోట ధ్వంసానికి కారణమైన సంఘటన వర్ధమానుకోట గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన పాక సురేష్ తన వ్యవసాయ భూమిలో మిర్చిపంటను సాగు చేస్తున్నాడు. మిర్చి పంట ఏరివేత దశలో ఉంది. అయితే అన్నదమ్ముల మధ్య మనస్పర్థల కారణంగా ఆయన సోదరులైన పాక గణేష్, పాక నరేష్‌లు మిర్చితోటను ట్రాక్టర్‌తో ధ్వంసం చేశారు. ఈ విషయంపై పాక సురేష్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మిర్చితోటను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరాడు.

ప్లాస్టిక్ నివారణకు కృషి చేయాలి



ర్యాలీ నిర్వహిస్తున్న బాలభవన్ సిబ్బంది

సూర్యాపేటటౌన్ : చేతి సంచి వాడకం పెంచి ప్లాస్టిక్ నివారణకు కృషి చేయాలని, చెట్లు నాటి నీళ్లు పోసి సంరక్షణ చేపట్టడం అందరి బాధ్యత అని గ్రీన్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పారపు నరేందర్, విశ్రాంత అధ్యాపకుడు హమీద్ ఖాన్ అన్నారు. జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని బాల భవన్ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో ఆదివారం ప్లాస్టిక్ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బాలభవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణరెడ్డి, సిబ్బంది ఎల్లయ్య, సింగ్, ఉమా, అనిల్, సాయి, వీరయ్య, పద్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

కూలిన కాలువ.. పొంచి ఉన్న ప్రమాదం

అర్వపల్లి : సూర్యాపేట–జనగామ 365బీ హైవేపై అర్వపల్లి శివారులో పెట్రోల్ బంక్ ఎదుట వర్షపు నీటి కాలువ కూలి ప్రమాదకరంగా మారింది. ఈ కాలువపై వాహనాలు వెళ్లి పైకప్పు కొంత వరకు కూలిపోయింది. దీంతో బంక్‌లోకి ఇందనం కోసం వెళ్లే వాహనాలు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది. రోడ్డు నిర్మాణ కంపెనీ కాంట్రాక్టర్ వెంటనే స్పందించి కూలిన కాలువను మరమ్మతు చేయించి ప్రమాదాలు జరగకుండా చూడాలని వాహనచోదకులు కోరుతున్నారు.



బంక్ ఎదుట ప్రమాదకరంగా ఉన్న కాలువ

సేంద్రియ సాగుపై రైతుల ఆసక్తి

- చివ్వెంల మండలంలో పెరిగిన జీవ ఎరువుల వినియోగం
- భూసారంతో పాటు పెరుగుతున్న పంటల దిగుబడి



వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలోని పొలంలో ఎరువుపోస్తున్న రైతులు



లక్ష్మణ్‌నాయక్ తండాలోని పొలంలో పోసిన సేంద్రియ ఎరువు

చివ్వెంల : పంటల సాగులో రైతులు వినూత్న ఆలోచనల వైపు అడుగులు వేస్తున్నారు. పొలాల్లో రసాయనిక ఎరువుల వినియోగంతో భూసారం దెబ్బతినడమే కాకుండా తెగుళ్ల ఉధృతి పెరిగి సరైన దిగుబడి రావడం లేదని గ్రహించిన అన్నదాతలు సేంద్రియ ఎరువుల వినియోగం వైపు ఆసక్తి చూపుతున్నారు. దీనికి తోడు వ్యవసాయ అధికారులు సేంద్రియ వాడకంపై రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నారు. దీంతో మండలాల్లో రైతులు తమ పంట పొలాల్లో భూసారం పెంపొందించేందుకు నల్లమట్టి, సేంద్రియ ఎరువుల వాడకం వైపు మొగ్గు చూపుతున్నారు.

పొలాల్లో నల్లమట్టి..

మండలంలో సుమారు 40 వేల ఎకరాల సాగు భూమి ఉండగా ప్రస్తుతం ఎక్కువ మంది మంది రైతులు సేంద్రియ సాగుపై మొగ్గు చూపుతున్నారు. నల్లమట్టి పంట పొలాలకు ఎంతో మేలు చేస్తుందని వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించడంతో చివ్వెంల మండలంలోని బి.చందుపట్ల, తిమ్మాపురం, మోదిన్‌పురం, భీమ్లాతండా, పాండ్యానాయక్ తండా, మున్యానాయక్ తండా, వల్లభాపురం, ఉండ్రుగొండ, గుంజలూరు గ్రామాలకు చెందిన రైతులు పొలాలకు నల్లమట్టి తరలిస్తున్నారు. గ్రామాల్లో ఉన్న చెరువులు, కుంటల్లోని నల్లమట్టిని తరలిస్తూ తమ పంట పొలాల్లో చల్లుకుంటున్నారు. దూరాన్ని బట్టి ట్రాక్టర్ మట్టికి రూ.800 నుంచి రూ.1200 వరకు వెచ్చిస్తున్నారు. నల్లమట్టితో పాటు ఆవు, గేదె, మేకలు, గొర్రెల ఎరువులను కొనుగోలు చేస్తూ పంట పొలాల్లో వేసుకుంటున్నారు. మండలంలో దాదాపు 600 ఎకరాలకు పైగా పొలాల్లో సేంద్రియ ఎరువులు వినియోగిస్తున్నారు. గొర్రెలు, మేకల ఎరువుల కోసం రైతులు చేలల్లో మంద పెడుతుండటంతో వీటి ఎరువు ట్రాక్టర్‌కు రూ.10 వేల నుంచి రూ.12వేల వరకు, అదే విధంగా ఆవు, గేదే ఎరువులకు ట్రాక్టర్‌కు రూ.12 వేల నుంచి రూ.13 వేల వరకు డిమాండ్ ఉంది. ధర ఎంత ఉన్నా దిగుబడి పెరుగుతుందని రైతులు వెనుకడుగు వేయడం లేదు.

మార్కెట్‌లో సేంద్రియ ఎరువులు..

శాస్త్రీయ పరిజ్ఞానంతో ఉత్పత్తి చేసిన సేంద్రియ ఎరువులను కార్బన్, గోల్డ్ తదితర పేర్లతో మార్కెట్‌లో ప్రవేశ పెడుతున్నారు. సహజంగా లభ్యమయ్యే సేంద్రియ వ్యర్థాలను సూక్ష్మజీవుల చర్యలతో పూర్తిగా కుళ్లపెట్టి ఎరువులుగా తయారు చేస్తారు. రైతులు వీటి ఉపయోగాలు తెలుసుకుని బ్రాండ్ కంపెనీలకు చెందిన సేంద్రియ ఎరువులు కొనుగోలు చేస్తున్నారు.

భూసారం పెరుగుతుంది



సేంద్రియ ఎరువుల వాడకంతో భూసారం పెరుగుతుంది. సూక్ష్మజీవులకు సేంద్రియ పదార్థం ఆహారంగా ఉపయోగపడుతుంది. అన్ని పంటలకు సేంద్రియ ఎరువులను విరివిగా వాడుకోవచ్చు.

– ఎ.ఆశకుమారి, మండల వ్యవసాయ అధికారి

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

తిరుమలగిరి : గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి రూ.1000 వేతనం పెంచడం పట్ల బీఆర్ఎస్‌కేవీ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం తిరుమలగిరిలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు గొడిచర్ల సత్యనారాయణ గౌడ్, మండల అధ్యక్షుడు బక్కయ్య, నాగయ్య, శోభ, రవీందర్, మహేష్, రమేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

12నుంచి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు



సమావేశమైన గ్రామస్తులు

అర్వపల్లి : బొల్లంపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ విశాలక్ష్మి సమేత విశ్వేశ్వరస్వామి ఆలయంలో వచ్చే నెల 12నుంచి 14వరకు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు జరగనున్నాయి. ఈ మహోత్సవాల విజయవంతానికై ఆదివారం గ్రామస్తులు సమావేశాన్ని నిర్వహించారు. 12న ప్రతిష్ఠామూర్తుల ఊరేగింపు, అగ్ని ప్రతిష్ఠ, హోమం, 13న ధ్వజస్తంభానికి జలాధివాసం, 14న విగ్రహ, యంత్ర, ధ్వజస్తంభ ప్రతిష్ఠలు జరుగుతాయని దేవాలయ ప్రతిష్ఠ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాల సందర్భంగా వచ్చే నెల 9నుంచి 20వరకు గ్రామంలో మద్యం అమ్మకాలు జరపవద్దని, మద్యం, మాంసాహారం ముట్టవద్దని గ్రామస్తులు తీర్మానించారు. ఒకవేళ ఎవరైనా మద్యం అమ్మినా, సేవించినా, మాంసాహారం భుజించినా రూ.50వేలు జరిమానా విధించాలని తీర్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సర్పంచ్ మృతి తీరనిలోటు

ఆత్మకూర్ (ఎస్) : సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, సర్పంచ్ మహమ్మద్ అలీ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కొప్పుల వేణారెడ్డి అన్నారు. మహమ్మద్ అలీ మరణ వార్త తెలుసుకుని ఆదివారం హైదరాబాద్‌లోని హాస్పిటల్‌లో అతడి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

కోతుల బెడదతో జనం బెంబేలు



అర్వపల్లిలో హైవేపై తుంగతుర్తి రోడ్డులో సంచరిస్తున్న కోతులు



కోతి దాడిలో మహిళ తలకు అయిన గాయం

అర్వపల్లి : అర్వపల్లిలో రోజురోజుకూ కోతుల సమస్య తీవ్రమవుతుంది. దీంతో ప్రజలు బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఆదివారం స్థానిక ఉమమహేశ్వరస్వామి దేవాలయానికి వెళ్లే రోడ్డులో బత్తుల రమణ తన ఇంటి ఎదుట వాకిలి ఊడ్చుతుండగా ఇంటిపైన ఉన్న కోతులు ఒక్కసారిగా ఆమెపైకి ఎగబడి దాడి చేశాయి. వాటిని వెళ్లగొట్టడానికి ఎంతో ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. చివరకు ఇంట్లో ఉన్న రమణ కుమారుడు, వర్ధమానుకోట పశువైద్యాధికారి డాక్టర్ రవి బయటకు పరుగులు తీస్తూ వచ్చి తల్లిని కాపాడటానికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో కోతులు రవిపై కూడా దాడి చేశాయి. చివరకు తన తల్లిని రక్షించుకొని ఇంట్లోకి తీసుకొని వెళ్లి తలుపులు వేశాక కోతులు వెనుదిరిగిపోయాయి. అలాగే ఇదే రూట్లో శనివారం ఎ.అనూష అనే యువతి ఇంట్లో నుంచి బయటకు వస్తుండగా కోతులు వెంట పడగా తప్పించుకుంది. తుంగతుర్తి రోడ్డులో హైవే మీదుగా కొప్పోజు వెంకన్న బైక్‌పై వెళ్తుండగా కోతులు వెంటపడ్డాయి. దేవాలయం వద్ద నుంచి వెంకన్న అనే మరో వ్యక్తి ఇంటికి వెళ్తుండగా కోతులు వెంటపడి దాడి చేయగా స్వల్ప గాయాలయ్యాయి. కాసర్లపహాడ్ రోడ్డులో వారం రోజుల వ్యవధిలో పలువురు కోతుల దాడిలో గాయపడ్డారు. సంబంధిత అధికారులు కోతుల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పోలీసుల దాడి హేయమైన చర్య



చివ్వెంల : మాట్లాడుతున్న బచ్చలకూర రాంచరణ్

పెన్‌పహాడ్ : అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని పోరాటం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులపై పోలీసులు దాడి చేయడం హేయమైన చర్య అని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్గూరి గోవింద్, ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబుగౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. మోతె మండలం విభళాపురం గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలను అరికట్టాలని ఈ నెల 26న ఆందోళన చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు, సీపీఎం మండల కార్యదర్శి గోపాల్‌రెడ్డి, తదితరులపై పోలీసులు మూకుమ్మడిగా దాడి చేశారని అన్నారు. ఈ దాడిని అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పొడిశెట్టి సైదులు, అబ్బగాని కాశయ్య, బోడ సైదులు, పరశురాములు, మామిడి వెంకన్న, గుండు ఉప్పలయ్య, గునుగుంట్ల సైదులు, పందిరి సైదులు, గోపగాని వెంకన్న పాల్గొన్నారు.

మోతె ఎస్‌ఐని సస్పెండ్ చేయాలి

నాగారం : వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, సీపీఎం జిల్లా నాయకుడు మట్టిపెల్లి సైదులుపై అకారణంగా దాడిచేసి, దూషించిన మోతె ఎస్‌ఐ మహేష్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతుల మల్లయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. శుక్రవారం మోతె మండలం విభళాపురంలో అర్హులైన పేదలకు డబుల్‌బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని శాంతియుతంగా నిరసన చేస్తుండగా పోలీసులు వారిపై విచక్షణ రహితంగా దాడిచేసి, అక్రమ కేసులు పెట్టారని అన్నారు. వెంటనే ఎస్‌ఐని సస్పెండ్ చేసి, అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు. ఆయనతో పాటు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఎలుక సోమయ్య, వంగాల శేఖర్, మల్లేపాక సోమయ్య, రవిశంకర్, పానుగంటి వెంకన్న తదితరులు ఉన్నారు.

మోతె ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలి

తుంగతుర్తి : ప్రభుత్వం నిరుపేదలకు సొంత ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ మోతె మండలం విభళాపురంలో శాంతియుతంగా సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపెల్లి సైదులుపై విచక్షణ రహితంగా దాడిచేసిన ఎస్‌ఐ మహేష్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నిరసనకారులపై అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు. ఆయనతో పాటు సీపీఎం నాయకులు ఉన్నారు.

పోలీసుల దాడి హేయం

చివ్వెంల : మోతె మండలం విభళాపురం గ్రామంలో అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులపై పోలీసుల దాడి హేయమైన చర్య అని సీపీఎం మండల కార్యదర్శి బచ్చలకూర రాంచరణ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. స్థానిక బీఆర్ఎస్ నాయకుల ప్రోత్సాహంతోనే పోలీసులు దాడి చేశారని ఆరోపించారు. సీపీఎం నాయకులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇళ్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాశబోయిన భూషయ్య, సోమయ్య, పిచ్చయ్య, అబ్రహం, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

30న యాగన్న స్థూపం ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : ఈ నెల 30న నిర్వహించనున్న జిల్లాలోని జాజిరెడ్డిగూడెం మండలం సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు, అమరుడు పోలెబోయిన యాగన్న స్థూపం ఆవిష్కరణ, బహిరంగ సభ పోస్టర్‌లను ఆదివారం జిల్లా కేంద్రంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పీవైఎల్ జిల్లా కార్యదర్శి కునుకుంట్ల సైదులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. యాగన్న సూర్యాపేట, తుంగతుర్తి డివిజన్‌లోని గ్రామాల్లో ప్రజా సమస్యలపై పోరాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ డివిజన్ కార్యదర్శి అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు పోరెండ్ల దశరథ, ఎస్‌డీఎల్‌సీ సభ్యులు పోలెబోయిన పెద్ద లింగయ్య, వడకాల బయన్న, చంద్రయ్య, శ్రీను పాల్గొన్నారు.

కొమరయ్య మృతికి సంతాపం

మద్దిరాల : మద్దిరాల మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన వల్లపు కొమరయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. దీంతో మృతుడి భౌతికకాయాన్ని పీసీసీ దళిత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నాగరిగారి ప్రీతమ్, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళ జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగఢ అనురాధ కిషన్ రావు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడిపాటి నర్సయ్య, రేట్నేని శ్రీనివాస్, హమీద్, వినోద్, పశుల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరిబోండాలకు భలే గిరాకీ!

- రూ.30నుంచి రూ.40కి పెరిగిన ధర
- ఎండలతో పెరిగిన అమ్మకాలు



కొబ్బరి బోండాలు

అర్వపల్లి : భానుడి భగభగతో మండే ఎండల నుంచి కాస్త ఉపశమనం ఇచ్చే కొబ్బరి బోండాలకు డిమాండ్ పెరిగింది. దీనికితోడు బోండాల ఉత్పత్తి తగ్గుతుండటంతో కొరత ఏర్పడుతుంది. ఈ కారణంగా వ్యాపారులు ధరలు పెంచేస్తున్నారు. అయితే రోజురోజుకు ఎండలు మండిపోతుండటంతో జనం కొబ్బరిబోండాలను ఎక్కువగా తాగుతున్నారు. మొన్నటి వరకు కొబ్బరి బోండం ధర రూ.30 ఉండగా ప్రస్తుతం రూ.40కి పైగానే పెరిగింది. ఇదివరకు లీటరు నీటికి రూ.100 తీసుకునేవారు. ప్రస్తుతం రూ.150వరకు అమ్ముతున్నారు.

నియోజకవర్గంలో రోజూ 10వేలకు పైగానే..

నియోజకవర్గంలోని తిరుమలగిరి మున్సిపాలిటీతోపాటు తుంగతుర్తి, అర్వపల్లి, నూతనకల్, నాగారం, మద్దిరాల మండలాల్లో ప్రతిరోజు ప్రస్తుతం 10వేల కొబ్బరి బోండాలకు పైగానే విక్రయాలు జరుగుతున్నాయి. గత నెల రోజులకు ముందు 5వేల లోపు బోండాల అమ్మకాలు జరగగా ఎండలు పెరగడంతో బోండాల వాడకం పెరిగింది. దీంతో 10వేలకు పైగానే కొబ్బరి బోండాలు అమ్ముడు పోతున్నాయి. ఏపీతోపాటు ఖమ్మం, సూర్యాపేట తదితర ప్రాంతాల నుంచి వ్యాపారులు అయితే ఈ నియోజకవర్గానికి కొబ్బరి బోండాలు తెచ్చి అమ్ముతుంటారు. అయితే ప్రస్తుతం ఏపీలోని ఏలూరు, రాజమండ్రి, చింతపూడి, నిడదవోలు, పాలకొల్లు, జంగారెడ్డిగూడెం తదితర ప్రాంతాల నుంచి ఈ ప్రాంతానికి కొబ్బరిబోండాలు వస్తుంటాయి. ఆ ప్రాంతాల్లో విపరీతంగా పెరిగిపోతున్న ఎండల కారణంగా బోండాల దిగుమతి తగ్గింది. దీంతో ఇతర రాష్ట్రాల నుంచి బోండాలు తెప్పించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఎండలు పెరుగుతున్న మూలంగా జనం ఎక్కువగా కొబ్బరి నీళ్ల తాగుతూ ఉపశమనం పొందుతున్నారు. దీంతో ఒక్కసారిగా వినియోగం పెరగడంతో అరకొరగా వస్తున్న సరుకు సరిపోని పరిస్థితి ఏర్పడుతుంది. ఎండలు ఇలాగే పెరిగితే కొబ్బరిబోండాల కొరత మరింత ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

కొబ్బరినీళ్లతో ఉపశమనం



ఎండలు మండిపోతుండటంతో వాటి నుంచి ఉపశమనం పొందడానికి కొబ్బరి నీళ్లు ఎక్కువగా తాగాల్సి వస్తుంది. రూ.25 ఉన్న కొబ్బరి బోండా ధర ప్రస్తుతం రూ.40కి పైగానే పెరిగింది. ఈ బోండాలకు కూడా కొరత ఏర్పడుతుంది.

– దడిపల్లి వెంకట్

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు

నూతనకల్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999–2000 బ్యాచ్ పదో తరగతి పూర్వవిద్యార్థులు ఆదివారం ఐఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్య నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బీమిడి సుభాష్‌రెడ్డి, ఇమ్మారెడ్డి దయాకర్‌రెడ్డి, బత్తుల నాగమల్లు, పొన్నం మురళీ, షాహినా, సుల్తాన్, చామకూరి శ్రీధర్, బొడ్డుపల్లి ముత్తయ్య, కొల్లు శంకర్ రెడ్డి, కవిత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు దగ్గరగా ఉండటానికే ‘మన్ కీ బాత్’



మన్ కీ బాత్ వీక్షిస్తున్న బీజేపీ నాయకులు

దురాజ్‌పల్లి : భారత ప్రధానిగా మోదీ బాధ్యతలు తీసుకున్నాక వ్యక్తిగతంగా ప్రజలకు దూరం కాకూడదనే ఉద్దేశంతోనే మన్ కీ బాత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం ప్రధాని మోదీ మన్ కీ బాత్ 101వ ఎపిసోడ్‌ను జిల్లా కేంద్రంలోని 25వ వార్డులో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వీక్షించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు అయినాపురపు శ్యామల గౌరి, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, పట్టణ అధ్యక్షుడు అబీద్, పార్లమెంట్ కో కన్వీనర్ తుక్కని మన్మథరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లమల్ల నరసింహ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆరూరి శివ, సోషల్ మీడియా పార్లమెంట్ కో కన్వీనర్ కొప్పుల క్రాంతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భారతరత్న ప్రకటించాలి

భానుపురి : నందమూరి తారకరామారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని సామాజికవేత్త, విశ్రాంత జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు, ఎన్టీఆర్ అభిమాన సంఘం సలహాదారు గుండా రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. గతంలో సినీ రంగానికి చెందిన తమిళనాడు ముఖ్యమంత్రి దివంగత ఎంజీ.రామచంద్రన్‌కు, సాంస్కృతిక రంగంలో గాయని లతా మంగేష్కర్‌కు, క్రీడారంగంలో సచిన్ టెండూల్కర్‌కు, సంగీత విభాగంలో రవిశంకర్, బిస్మిల్లా ఖాన్ తదితర మహనీయులకు భారతరత్న బిరుదునిచ్చి గౌరవించారని తెలిపారు. అలాగే సినీ, రాజకీయ రంగాల ద్వారా ప్రజలకు సేవలు అందించిన తెలుగు ప్రజల ఆరాధ్యుడు ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించి గౌరవించాలని కోరారు.

ఎన్టీఆర్ జయంతి వేడుకలు



కేక్‌కట్‌చేసి పంపిణీ చేస్తున్న ఆకారపు రమేష్

తుంగతుర్తి : మండల పరిధిలోని బండరామారంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను టీడీపీ ఆధ్వర్యంలో ఆదివారం ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర నాయకుడు ఆకారపు రమేష్ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమలో టీడీపీ నాయకులు శేఖర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత



ఆత్మకూర్ (ఎస్) : మల్లారెడ్డి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూరు మండల కేంద్రంలోని నంద్యాలగూడెంలో తంగెళ్ల మల్లారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. దీంతో 2002–2003 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు మల్లారెడ్డి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించడంతోపాటు రూ.42 వేల ఆర్థికసాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, కిరణ్, కుమార్, మల్సూర్, సురేష్ రెడ్డి, శోభన్, రాంబాబు పాల్గొన్నారు.

నూతనకల్ : నూతనకల్ మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన మన్నూరి వెంకన్న ఇటీవల విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. దీంతో 1997–98 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు మృతుడి కుటుంబ సభ్యులకు ఆదివారం రూ.10600 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ల గోపాల్, కొంగరి భిక్షం, కుంట రఘురాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల పరిధిలోని రామన్నగూడెంతండాకు చెందిన వార్డు సభ్యురాలు, బీజేపీ కార్యకర్త గుగులోతు అమ్మి ఆదివారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా మృతురాలి భౌతిక కాయానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5000 ఆర్థికసాయం అందజేశారు. ఆయనతోపాటు బీజేపీ మండల అధ్యక్షుడు గాజుల మహేందర్, రవినాయక్, హన్మంతు తదితరులు ఉన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి పట్టణానికి చెందిన ఎల్సోజు వీరాచారి ఇటీవల మృతి చెందారు. దీంతో ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్, జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ పరామర్శించారు. రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షులు అనురాధ కిషన్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, ఎండీ.హాఫీజ్, ఉపేందర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్ : ఎర్రపహాడ్‌లో ఆర్థికసాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు



తిరుమలగిరిలో మృతుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



తుంగతుర్తి : రామన్నగూడెంలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న రామచంద్రయ్య